R.No.M.3152 Estd. 1930

జమీన్‌రైతు

సంపుటం 15 సంచిక 32 | శుక్రవారం 11-8-44 నెల్లూరు. | వెల 0-1-6.

సెప్టెంబరు 15 రైతుసభ్యుల చేర్పించుటకు ఆఖరు తేది.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ నన్నపనేని వెంకటసుబ్బయ్యగారి ప్రకటన.

ఇటీవల చాలా జిల్లా రైతుసంఘాలు సభ్యుల చేర్పించుటకు గడువు చాలదంటూ, కాలపరిమితిని పొడిగించవలసిందని కోరుచూ రాష్ట్రసంఘమునకు వ్రాసినందున, రాష్ట్రసంఘం, ఆలోచించి రైతుసభ్యుల చేర్పించు కాలపరిమితిని సెప్టెంబర్ 15 వ తేది వరకు పొడిగించింది. ఇంకా పొడిగించుటకు వీలుండదు. కాన అన్నిజిల్లా సంఘాలు, రైతుసేవకులు తీవ్రంగా పనిచేసి, సభ్యుల విరివిగా చేర్పించి, రైతు ఉద్యమాభివృద్ధికి కృషిచేయాలని కోరుచున్నాము. సభ్యత్వఫారములు కావలసినవారు రాష్ట్రసంఘ కార్యాలయమునకు వ్రాసిన పంపగలరు.

లోకాభిరామాయణం

— చుండి జగన్నాథం. —

లోకమాన్యుని వర్ధంతి దేశమంతా సంరంభంతో జరిగింది. ఈ పుణ్యమూర్తి ఆగష్టు ఒకటి 1919 వ దేశాన్ని గాంధి హస్తగతంచేసి పరమపదించెను. లోకమాన్యుడు ధన్యజీవి, కీర్తికాయుడు, ఈయన ప్రజ్ఞ, పాండిత్యము అనన్య సామాన్యములు.

లాల్, పాల్, బాల్ త్రయంలో, నిస్సందేహంగ ఈయనే అగ్రేసరుడు. ఈముగ్గురిలో ఏ ఒకరి పేరుచెప్పినా అధికార్లకు గుండెలదిరేవి. ముగ్గురి పేర్లు ఒకేసారి చెవినబడినా హంసే ఎగిరిపోయినట్లుండేది! యథార్థంగా, ఈ మహనీయుని పలుకు 'దారుణ బంధన శస్త్రతుల్యము'!

'స్వరాజ్యము నా జన్మహక్కు నేను దానిని సాధించెదను' అని ప్రప్రథమంగా గర్జించినవారు బాల్ (బాలగంగాధర తిలక్, పాల్- బిపిన్ చంద్రపాల్ - లాల్, లాలా లజపత్‌రాయ్)అందుకోసమే ఆయన జీవం ధారపోశారు.

ఈ మహనీయుని రాజకీయములను గురించి పలువురు పలువిధాల తాత్పర్యాలు తీస్తున్నారు. తిలక్ యథోచిత సహకార వాది అని కేల్కార్ వర్గీయుల వాదం. ఇది తిలక్ స్మృతికి మహాపచారం. ఆయన యథోచితంగాగానీ ఇతరత్రాగానీ సహకార వాది గాడు, ఆయనకు మూర్ఖపు పట్టులేవు. రాజకీయంగా ఛాందసుడు కాడు. ఆయన వాస్తవిక వాది.

1919 లో మంటుఫర్డు సంస్కరణలు ప్రకటన కాగానే యథోచిత సహకారం చేయదగునని ఆయన అన్నమాట వాస్తవమే. షరతుగా యుద్ధానికి సహాయంజేస్తానని 1939 లో గాంధి వైస్రాయితో అన్న మాట నిజమే. అట్లని గాంధిని సహకారవాదిగా వర్ణించే మూర్ఖులెవరైన వుండగలరా? తిలక్ సంగతీ అంతే

తిలక్, లజపత్‌రాయ్‌గారలు ప్రధానంగా రాజకీయ వేత్తలు. మహామేధా సంపన్నులు, తంత్ర విశారదులు. "స్వపరిపాలన, బాయకాట్, జాతీయ విద్య" మనకు వారుపెట్టిన బిక్షే. ఇందులో మొదటి రెండూ పత్తు రాజకీయ కార్యక్రమానికి సరిపడే అంశాలు. మూడవది దానికి దోహదంచేసేది. రాజకీయ పక్షానికి రాజకీయ కార్యక్రమం అనుసరణీయమని గ్రహించి తదనుగుణంగా దేశాన్నినడిపించే నాయకత్వం ఆ మహామణులతోనే అంతమైపోయింది.

తిలక్‌యుగానంతరం దేశం కదలక మెదలక కూర్చోలేదు. పరిపరిగానే. అనేక సంఘటనల ప్రభావంచేత, ముమ్మందుకు సాగివెళ్లింది. కాని వాస్తవికత స్థానే మన రాజకీయాలలో ఛాందసం ప్రబలించి. రాజకీయవాదులు మందుకైనా కన్పించరే! అందరూ ధర్మపరులు, దానకర్ణులు, ఆర్తత్రాణ పరాయణులు, ధర్మసత్రముల స్థాపనకై అహర్నిశం కృషిచేసే వారేగాని, వాస్తవిక రాజకీయ దృక్పథంగల్గి, పరాన్న భుక్కులవశమైవున్న అధికారాన్ని హస్తగతం చేసుకునేటందుకై కట్టుదిట్టమైన సిబ్బందిని, సరంజామాను సిద్ధంచేసుకోవలెనన్న కాపత్రయం గలవారేరీ?

ఇనప్పటికీ మనం చాలా అదృష్టవంతులమనే నా అభిప్రాయం, ఛాందసం మనల్ని మింగివేయక మునుపే మేల్కొన్నాము. ఎప్పటి కప్పుడు ఏదో ఒక విషమ పరిస్థితి, దయ్యాలో, సైమన్‌కమిషనో, యుద్ధమో మనపైవచ్చిపడి, అన్నసత్రాలను మరెవరికైనా అప్పగించి, రంగంలోకి నడవండోయ్! అని మనల్ని, మన పెద్దలను తట్టిలేపుతూనేవున్నాయి. తప్పు తెక్కిన తర్వాత, మన నాయకులు ప్రత్యక్షమైనప్పుడల్లా వర్తించి, కార్యసాధనచేస్తూనేవున్నారు. అంతే ఆ తర్వాత తిరిగి అనాగత విధాతలు కాలేదు: మళ్లీ అన్నసత్రాల కార్యక్రమమే మిగిలివుంటుంది.

ఉద్యమానికి వరద, వాడిలేదు. కేవలం స్ఫురణ మార్గదర్శి, తత్కాలానికి ఉత్తమోత్తమం ఆచరణ యోగ్యం. ఆ అధ్యాయం ఆ ఉద్యమపర్వంతోఆఖరు

ఇట్టి విచిత్రావస్థ మరేదేశపు రాజకీయ పక్షానికీ ఎన్నడూ కలగలేదు. దీనికి కారణం నాటికీ నేటికీ రాజకీయ పక్షానికి రాజకీయ కార్యక్రమం, రాజకీయ వాస్తవిక మనస్తత్వం లేకపోవడమే. లేకుంటే అంత మహా సంరంభం జరిగి, టక్కున నాయకత్వంలేక దిగబడి పోవడమా? నాయకత్వం స్వర్గంనుంచి ఊడిపడదు. అన్నసత్రాల సంస్థాపకులకు ఉద్యమ సంరంభ నాయకత్వం ఎక్కడినుంచి వస్తుంది? వచ్చిన ఏ కొందరు బుద్ధిమంతులవల్ల ఎంత పనికాగలదు? చెప్పుకుంటే సిగ్గుచేటు.

వాస్తవంగా తిలక్ స్మృతిని గౌరవించదలచుకొంటే, తక్షణం రాజకీయ పక్షానికి రాజకీయ కార్యక్రమం ఆచరణయోగ్యం చేయడమే కర్తవ్యం.

• • •

లోకమాన్యుని జీవితాంశములు స్మరణీయములైనవి పెక్కు ఉన్నవి. ఈ తరుణంలో ముఖ్యంగా ఆయన ఈసుడుపులు గమనార్హమైనవి.

"మహమ్మదీయుల సంకట పెట్టవలెనని, నేను శివాజీ ఉత్సవములను తలపెట్టలేదు. వీరపూజ సార్వజనీనము. రేపు భారత వర్షానికి మహమ్మదీయుడు నాయకుడు కావచ్చును." తిలక్ వాస్తవిక వాదానికి ఇదొక ఉల్లేఖనం మాత్రం.

లోకమాన్యుడు స్వచ్ఛమైన హిందూవిజ్ఞాని. సదాచార సంపన్నుడు. ఈయన హిందుత్వం, ఆచారం రాజకీయాలలోకి ఎన్నడు చొరబడలేదు. 1916 లో "లక్నోపాక్టు" ముస్లిములతో కుదుర్చుకున్నవారు ఈయనే. అప్పటికి కనే పుంచిరని ఆయన భావించడు కాబోలు: దరిమలాన, దానివల్ల జరిగిన వైపరీత్యానికి ఆయనను నిందించడం అవివేకం.

• • •

చరిత్ర ప్రసిద్ధమైన తిలక్‌సూక్తి: 'నేటి అతివాదులు రేపటి మితవాదులు,నిన్నటి అతివాదులు నేటి మితవాదులు.'

• • •

. నాకేమో ఈవేళ దుర్బుద్ధి పుట్టింది. జిన్నాపక్షం కానేను వాదిస్తా వినండి: "ఈ రాజాజీ సూచన అర్థంలేనిది. 1940 లో పాకిస్తాన్ కావాలన్నాంగాని ప్లెబిసైట్‌మాట అందులో లేనేలేదు. క్రిప్సు గారవ సందర్భంలో 1942 లో ముస్లిములకే ప్లెబిసైట్ వుండాలెనని చెప్పాం. క్రిప్సు తెచ్చిపెట్టాడు మొదట ఈపాడుమాటను.

"అసలు, పాకిస్తాన్ ప్లెబిసైట్‌వల్ల నిర్ణయం అయ్యేదికాదు. ముసల్మానులు మైనారిటీకాదు. నేషన్, జాతి, ప్రత్యేక సాంప్రదాయ సిద్ధమైనతెగ. మా దేశాన్ని మా కిమ్మంటున్నాం. స్వరాజ్యం కావాలంటున్నాం.

"ఇండియాకు స్వరాజ్యం ఇచ్చేది,లేనిది ప్లెబిసైట్ వల్ల నిర్ణయిస్తామంటే ఎట్లావుంటుంది? అంతే నను కొంటి మా సంగతి.

"ప్రపంచంలో ఎక్కడైనా సరిహద్దు నిర్ణయానికి ప్లెబిసైట్ సవ్యమైన పద్ధతిగాని. ప్రత్యేక ప్రభుత్వాలను ప్లెబిసైట్‌ద్వారా ఏర్పాటుచేయడం కని, విని ఎఱుగం. రాజాజీ చరిత్రను సృష్టిస్తాడన్నమాట! బేష్!"

ఈవాదం విని రాజాజీ పరిలోక్షుడైతెలిసి బిల్ల గుర్తి ఇలా అన్నాడు. "అవును! ఎందుకని చరిత్రను సృష్టించరాదు? ఎంత సేపటికి ఇతరులను 'కాపీ'చేయడమేనా మనపని? ఇది కొత్త సంగతి కావంటావా సాంప్రదాయబలం నాకైచేస్తున్నది. ఇది అపూర్వమంటావా, ఈపని కార్యం సాధించిన నా కకీదారుకు అభినందనీయుడు!"

ఇంతకూ వ్యవహారం గడ్డకట్టలులేదే! స్వయం సమృద్ధిగల ప్రాంతాలను కేటాయింపుచేసి, సాముల ప్రత్యేకరాజ్యం చేసెయ్యాలి! అరాజ్యభాగం లోని మైనారిటీలకు స్వయం నిర్ణయాధికారం వుండరాదట! కాలికేస్తే మెడకు, మెడకేస్తే కాలికి దావరుగావున్న దేగాని, సవ్యంగా రాజీకొచ్చే ధోరణి ఈ కీణంవరకు కన్పించదు.

ఎవరికి ఐడితేవారికి ఏదికావాలిస్తే అది ఇవ్వనికి ఈదేశం ఎవరబ్బసొత్తని జిన్నాభావం? పైనుంచి మట్టి కాటేయ దేశమంతే మనుష్యులేనోయ్! గొర్లామేకలా పంచుకోడానికి?

ఇంతలోగానే, మునిగిపోయినట్లు, క్రిప్సు ప్రతిపాదనలు స్వీకరించడమే మంచిదని, 1942 లో స్వీకరించక పోవడం అనర్థకరమైందని రాజగోపాలచారిగారు వర్ధాలో ఒక ప్రసంగంలో తెలియజేశారు.

ఇది మాత్రం కేవలం అధిక ప్రసంగం!

గాంధి కొత్తగా చెప్పిందేమిటి? క్రిప్సు ఇవ్వకపోయిందేమిటి? అన్నిప్రశ్నం పరిశీలన సుదీర్ఘంగా జరుగుతూవుండగా, ఇంత హడావిడిగా ఈ పెద్దమనిషి ఇటువంటి ప్రకటన చేయడమెందుకు? ఒక్కొరవ టపిక పట్టలేదా?

మీ అభిమాన చిత్రం

ప్రభాకర్ పిక్చర్సువారి

మహారథి

కర్ణ (హిందీ)

★

విడుదల నిరీక్షింపుడు.

• పృథ్వీరాజ్, • సాహు మోడక్, • చంద్రకాంత్;

• దుర్గాఖోటే, • సురలత, • లీలాభాయి.

అందరూ మీ అభిమాన తారలు.

For Teritorial Rights & Bookings Apply to:-

FAMOUS FILMS CIRCUIT,

NELLORE.

జిల్లాలో ఎరువులు, విత్తనాలు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

నెల్లూరులోని వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరుగారి ఆఫీసులో విచారించగా, యీ సంవత్సరం జిల్లా అంతటికీ కలిపి యింతవరకు 24 టన్నుల ముడి యినుము, 200 టన్నుల వేరుశెనగపిట్టు, 40 టన్నుల అమ్మోనియం, కొద్దిగా పారలువగైరా సామాగ్రివచ్చినట్లు తెలిసింది. ఈ సామాగ్రిని వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్లద్వారా అమ్మించుచున్నారు. త్వరలో 4,5 వాగన్ల యినుప సామాగ్రిన్నీ, వేరు శెనగపిట్టున్నూ రావచ్చునని తెలియుచున్నది.

వెయ్యి యకరాలకు, కోవూరు, నెల్లూరు తాలూకాలలో విత్తనం గింజలు ఉచితంగా పంచినారు. ఆ భూములలోని పంట ధాన్యమును, డిపార్టుమెంటువారే, మార్కెటురేటుకన్న అదనంగా బస్తాకు 1 రూ చొప్పున యిచ్చి యీ సంవత్సరం 10 వేల బస్తాల ధాన్యం కొంటారట. రైతులకు విత్తనాలు, ఎరువులు కొనుక్కొనేందుకు 75 రూ. చొప్పున, వ్యవసాయ పనిముట్లు కొనుక్కొనేందుకు 100 రూ. చొప్పున అగ్రికల్చరల్ డిపార్టుమెంటు అప్పయిస్తారట.

(మా. వి.)

గన్నవరం తాలూకా రైతుసేవకుడు శ్రీ ఆబ్బూరు శ్రీ మన్నారాయణగారిని డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద అరెస్టుచేశారు.

హిట్లర్‌పై కుట్రపన్నిన నేరముమీద, జర్మనీలో 8 మందికి మరణదండన విధింపబడింది.

పెండ్లి కట్నాలు రు 17 లు

[illegible] పెద్దాపురం [illegible] గారికిని, తూరు పల్లపాలెం వీరాస్వామి రాయరెడ్డిగారి కుమార్తె చి॥ సౌ॥ రంగనాయకమ్మగారికిని 4 తేదీ జరిగినవివాహ వేడుకలో వధూవరులకు [illegible] రు 17 లు, పుల్లరు. 30 లు.

గ్రద్దయాడు, వల్లూరు [illegible] గారికిని, అల్లూరు [illegible] గారికిని చి॥ సౌ॥ [illegible] గారికిని, అల్లూరులో జరిగిన వివాహ [illegible] రు. 15 లు, వరుడు చిరునామా రు. 10 లు పుల్లరు. [illegible]

[illegible] వేదాంతపురం [illegible] గారికిని, చి॥ సౌ॥ [illegible] వివాహము [illegible] రు. 20 లు - పుల్లరు. 40 లు [illegible] తేదీ జరిగిన వివాహసందర్భములో [illegible]

పైవిధముగా మాకు వివరాలు పంపిన వారికందరకు వందనములు. వధూవరులకు శుభాకాంక్షలు ఒనగూడుగాక! —పత్రికారిక.

జమీన్ రైతు

11—8—44

"చేలో పంట చేతో అనుకొన్నది అర్ధమైనన్ను."

మద్రాసు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన చేలోపంట చేతోనేపుంటాలి అను ఆర్డినెన్సు గ్రామ్యులకు మంచిదికాదనే [illegible] ఇది ఆర్డినెన్సు రద్దుచేయడం. ఈ ఆర్డినెన్సు అవసరమో కాదో అని రైతులనడిగి వివరాలు సేకరించి ప్రభుత్వమునకు పంపవలసినదిగా [illegible] కోరడమైనది.

ఇప్పటికి [illegible] గ్రామాలలో [illegible] దగ్గర దగ్గరగా పని [illegible] ఇంకా వేరేవిధము లున్నప్పుడు పని [illegible] రైతులు [illegible] లకు కలిసి ఒకేచోట ఉన్నవేసుకోవడం రైతుల అంచాట్ము.

ఈ ఆర్డినెన్సు ప్రకారం గ్రామ్యులకు [illegible] లభించకపోతే అసలుకే [illegible] లాభదాయకానికి వీలు లేదు. ఈ విధంగా రైతుల ప్రత్యేక సిద్ధాంత ములను తొలగించాలి.

ఆదిగాక చాలామంది [illegible] రైతులు కొత్త గింజలు అమ్మి శేషవ్వ కర్ర చిర్రించలేని స్థితిలో పుంటారు. వీరందరికి, వరాంతంలో గ్రామ్యులకు అనుకూలమైన అనుకూలవడ్డీ. దాన్యం వక్రియించుకొనేవారి [illegible] ఆచరణలో ఇలాంటిపోరకి దాకకాడు. విసిసినము మజాన్నిగ్గజవేస్తే.

ఈ సందర్భంలో మరొక ముఖ్యవిషయాన్ను ముందుకు తీసుకురావలసి వస్తున్నది.

రైతుల కుటుంబంలోను, వ్యవసాయ అభివృద్ధిలోనూ [illegible] దాన్యాన్ని [illegible] ప్రభుత్వము కొనుగోలుచేయుటకు అనుకూలంగా పంటి బకేయా అర్డినెన్సు చేయవలసిందిగాను అభ్యర్థిస్తూ [illegible] రైతుల సంప్రదింపు అంగీకారముతో పరిష్కరిస్తే, దాన్యం వక్రియించుకొనే [illegible] వేసుకొనుట వల్ల [illegible] రైతులకు [illegible] ఉపయోగపడుతుంది.

[illegible] గ్రామంలో అందరూ తమ తమ కుటుంబాలను పెంచుకోవడం కొసమెరుపు. సంపూర్ణ దాన్యాన్ని పండించుకోగల భూస్థితిలోనున్నది. దాదాపు గ్రామాలలో గ్రామంలోకి ప్రైవేటు సంస్థలో [illegible] అమ్మకాలు [illegible] దాన్యాన్ని కొనుగోలు చేసుకొనుటకు [illegible] అవకాశం చూపవలసిన బాధ్యత ప్రభుత్వానిది. గనుక పరిస్థితులను దృష్టియందుంచుకొని గ్రామములను, జాగ్రామములను [illegible]

[illegible] ★ [illegible]

సోరాట్‌విజయం రానంతమాత్రాన నిరాశచెందక గాంధీజీ రాజకీయ విజయ సాధనకు పూనుకున్నాడు.

[illegible] చేసినమొదలు దాదాపు వినుము. [illegible] విడుదలకాకపోయినా కాకీయవర్గము, సంప్రదింపులు [illegible] అవిశ్రాంతకృషి నాయకులలోను [illegible] పట్టు పెంచింది.

ఆనాడ కన్నాగూడ, ఇటీవల లాహోర్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ గాంధీ— జిన్నా సమావేశం త్వరలో జరుగనున్నట్లు, కాంగ్రెస్, ఆంగ్లేయపక్ష ప్రతినిధులతో [illegible] పరిష్కారమునకు [illegible] ప్రయత్నిస్తానని [illegible] ప్రకటించారు. ఇవన్నీ [illegible] ఆశాజనకమైన [illegible] ఇంకా [illegible]

దేశమంతటలో గాంధీజీ అభిమానులు [illegible] శ్రేణిలు [illegible] ప్రార్థనలు [illegible] గానాయి [illegible] [illegible] ఇప్పుడు [illegible] వ్యవహారం. మా అభిప్రాయం.

గతనెల-అన్నా సమావేశం అగస్టు 15 వైన. [illegible] అని నమ్మకంగా తెలుస్తున్నది. అంతవరకు [illegible] వహించితే. జనాభీకర పర్యవసానం—[illegible]

[illegible] ఎంతమాత్రమైన [illegible] ప్రతిపక్షాలతో [illegible] పరిష్కారమునకు [illegible] సాధించుటకు [illegible] ప్రయత్నిస్తూనే [illegible] నాయకులలోను [illegible] తెలియచేసింది.

కమ్యూనిస్టులలో [illegible]

[illegible] కమ్యూనిస్టులు. [illegible] సంఘంలో [illegible] కమ్యూనిస్టులు. కాంగ్రెసును [illegible] సమర్థించినా, అది [illegible] సుంటినేపుంది, అనిపోరాటమును [illegible] యుద్ధమునకు [illegible] విధమున [illegible] "సైనిక్ అమ్మాయిల్ని [illegible] నేను గర్భిణిని" అని గాంధీజీ అన్న 1942 పోరాటమును [illegible] కమ్యూనిస్టులు [illegible] అలీవారితో [illegible] గాంధీజీ ఆనేం, కాని సైనికి వివాదాలు, కలసిపట్లు గవ్వించని, గాంధీజీ, కాంగ్రెసు అమరులేనారు [illegible] గాంధీజీ, కాంగ్రెసులు [illegible] పనిచేయమని ఆదేశించినవర [illegible] అని హెచ్చరించుచున్నాము.

[illegible] ఇప్పుడు [illegible] ఆగస్టు 9 తేదీ [illegible] గాంధీజీ అరెస్టుసాదం, కాని నోర్ధారణం చేయగా 28 మందిని అరెస్టుచేసి, తిరిగి ఆ సాయంత్రమే విడుదలచేశారు.

చల్లాయపాళెం

పట్టి పట్టి తగుపు పిల్లి తిర్నాలు మూటల్లో ఒ వింత చిచ్చు. ఒక పెద్దమనిషికి ఏకాయన బాకీ. బాకీ పరిష్కారం చేసుకుంటాను 50 లు. తోపిచి యిమ్మంటాడు బాకీదారు. అల్లాగాదంటారు అసామి. ఇద్దరుకంటి ఒక పెద్దమనిషివద్దకు తిర్పుకువెళ్ళగా [illegible] రు. 50 లు నాకిస్తే పరిష్కరిస్తా [illegible] పన్నాడట. పరికాలంతోసూటి బుద్ధాంటే మోపాలను కాబోలు చిచ్చి

పల్లె పెద్దకాయడు ఒక నాటకంవేసి చలేపుం చిందని చేసినవారే అనుకుంటున్నారు. —ఒ.వి.

పరిమి

ప్రైగ్రామంలో పనిచేయు పేదలకు బాధచెప్పు వలసినదేమి. పంచాయితీవారేమి, బిల్లాబోర్డు వారేమి [illegible] వారిబాధలు వారివి. [illegible] చాపిల్లా

మొన్న 20 తేదీ యీప్రాంతాన్ని చెరగని చిత్ర పరచివ్వి. వర్షాలు ప్రైబంధు మించి పారుదల కెన్నింది యిస్తాము మోపైకు సంపదలో చేరండని మీరు పెద్దలున్నారలకే నిజమేనా? —ఒ. వి.

బిజవాడ

[illegible] పత్రికాముఖముగా [illegible] ప్రకటించిన [illegible] గారు [illegible] గారవ మేజిస్ట్రేటుగా నియమించబడినందుకు మా హర్షము సంతసము. —ఒ. వి.

కొవలి

[illegible] తేదీ [illegible] సంఘం-ముస్లిం [illegible] ప్రార్థనలు దెల్లారుజామునుంచి [illegible]

• • •

నిన్న ప్రాయంత్రం [illegible] విద్యార్థులు బాల హాలులో గాంధీజీ, రాజాజీ సూచనలు [illegible] సి. వి. రెడ్డి ఆధ్వర్యంనను [illegible] ఆలాపించారు. (మా. వి)

బెజవాడ సరస్వతిలో 17-8-44 ది వియుపల

ఆచార్య ఆర్టు ప్రొడక్షన్సువారి

ఆగకదవు

(హిందీ)

మోతీలాల్ * అంజలీదేవి * ముబారక్.

అంతా హాస్యం.

ఇద్దరు చదువుకొన్న యువతీ యువకులు
వుద్యోగంకొరకు ఒక జమీందారునివద్ద
ధార్యభర్తలులాగ వ్యవహరించుదురు,
తర్వాత కథచూచి ఆనందించుడు—

For Booking Andhra & Ceded:

Famous Films Circuit,

Nellore.

సామ్యవాద సూత్రముపై * రంగుజాతుల జీవితం. *

అనాది జాతులు అనబడు పతితప్రజలు, పంపము వట్ల బాధ్యతలు, వ్యక్తి స్వామ్యముల విషయంలో, ఆధునిక యుగపు నాగరీక ప్రజలకన్నదాలగా వెను కబడియున్నారని కొందరు అనటంగద్దు. కానీ యీ ప్రముఖులు ఒక విషయం మరచిపోయారు. అది తెలుసుకోవాలంటే అసక్తిపైన కన్నరచరు! అదేమి టంటే. పతితప్రజలనబడు, ఆదిమ జాతులలో నిరుద్యోగమనేదిలేదు. నవయుగ చిహ్నమగు మారణహోమాలను యుద్ధాలుచేవు. వారిలో దరిద్రులులేరు 'ధరసింహాసనమై, నథంబుగొడుగై' తిర గటంవారిలో ఏమూలాలేదు. యీ నవయుగంలోనో: కొద్దిమంది ధనవంతులు; తతిమ్మావారంతా గర్భద రిద్రం వెళ్ళబోయవలసిందే........ ఈ తారతమ్యం మొరటువారని ఏహ్యభావంగా చూడబడే పతిత ప్రజలలోలేదు! ఈ సుగుణము కండ్లకు గన్పినట్లు కన బడుచున్నా, నవయుగ ప్రబుద్ధులు చూడనొల్లక, పతితప్రజలను నిర్హేతుకంగా హేళనచేస్తారు!

పురాణ సామ్యవాదులు

ఇలాంటి పురాణ సమత్వజాతులు, ఆఫ్రికా, అమెరికాల్లోనే గాక మన దేశంలోనూవున్నారు. దక్షిణ ఇండియాలో నీలగిరి కొండల ప్రాంతంలోను ఉత్తర హిందూస్థానంలో అటు హిమాలయ పర్వత ప్రాంతంలోను వీరు వున్నారు. వారి ఆర్థిక, సాంఘిక జీవిత విధానముల గురించి తెలుసుకొనే అవ కాశం నాకు గల్గింది.

"సాంఘిక బాధ్యతలలోను, ఆస్తి, ఆహా రము, యితర ముఖ్యావసరముల పంపిణీం విషయంలోను, అభివృద్ధిదాయక మనదగు సామ్యవాదమును, యీ అనాదిజాతులవారే, నేటి ధనికవాద నాగరీక జాతులకన్న, దగ్గరగ వున్నారు," అని దృఢ విశ్వాసంతో చెప్ప గలను.

స్త్రీ స్వాతంత్ర్యముకు విడాకుల హక్కు ఒక చిహ్నమయ్యేట్లయితే, తెల్లదొరసానివలె, పతిత జాతి వనిత ఆ హక్కు ను అనాదిగా కల్గియేవుంది. రష్యా స్త్రీవలె, పతితజాతి స్త్రీగూడా ఆర్థిక స్వాతం త్ర్యం కల్గియేవుంది, పచ్చలు పోషించుకోవటం అంటవిశారమని రంగుజాతులను యెగతాళిచేయ నవసరంలేదు. నాగరీకులని విర్రవీగే పాశ్చాత్యులు గూడ పచ్చలు పోషించుకుంటునే వున్నారు. ఇంగ్లండు, అమెరికా, జర్మనీలాంటి పారిశ్రామిక దేశాలలో నిర్బంధ నిరుద్యోగ భీమా వుందని విర్ర వీగుతారేమో! కానీ వద్దె. పువ్వరలలో, ప్రమాద ములు, నిరుద్యోగము, ప్రసూతి భీమాలవిషయంలో ప్రత్యేకమైన, సంపూర్ణంగా స్వదేశీయమైన భీమా పద్ధతివారిలో ఆచరణలోవుందని విస్మరించగలరా? ఎవరైన ఒకతోటి శ్రామికుడు జబ్బుచేసి, పనిలోకి రాలేనిచో సోదర కార్మికులందరు కలసి అతడు జబ్బునయమై, తిరిగి పనిలో ప్రవేశించువరకు, అతనికి మామూలు వేతనంయిస్తూనేవుంటారు. గర్భిణీ స్త్రీ విషయంలోనూ సాముదాయక సంపాదనలోనుంచి ఆమెకు జీతం యిస్తూంటారు. ప్రసవ కాలముకు వెనుక, ముందు. కొంతకాలము జీతంమీద ఆమెకు విశ్రాంతి సెలవుగూడ యిస్తుంటారు. వీరిని వట్టు కొని, అనాగరీకులనటం గర్వాంధకారమే.

ప్రజాస్వామ్యమో!

పతిత ప్రజలలో ప్రజాస్వామ్య సంస్థలు లేవని కొందరు అంటారే కానీ అమెరికాలాంటి దేశాలలో ప్రజాస్వామిక సంస్థలు, ప్రజాస్వామ్య సూత్రముల విచ్చిన్నానికి కారణమగు పార్టీల కుతంత్రాలు. ధనిక స్వాముల చేతులలోని కీలుబొమ్మలగు పత్రికలు, శాసనసభలు నిలయమై, ప్రజాస్వామ్యం ధనిక వాదులకు జవినమైన విషయం కారణగలరా? ప్రజాస్వామ్య విధానముకు మాతృస్థానం వహించెనను కొనే బ్రిటిష్‌గూడ, తన దేశంలో వున్నటువంటి

పతిత ప్రజలు - 10
ఆచార్య రంగాగారి ఆంగ్లగ్రంథముకు
కె యల్. సింహా అనువరణ.

ప్రజాస్వామ్యం, అన్ని దేశాలకు, అన్నిరకాల ప్రజలకు సరిపోదని అంటూన్నది. ముస్లింలీగు "బ్రిటనులో వున్నటువంటి, మెజారిటీ పరిపాలన ఇండియాకు తగదు" అంటున్నది. కాబట్టియే చాలామంది బ్రిటిషువారివలె పార్టీ ప్రభుత్వ విధానముకంటే స్విట్జర్లాండ్ పద్ధతియగు "కమిటీ విధానము" మంచి దంటారు.

తగాదాలు తగ్గించుటకు, అనాది గ్రామైక్యత నిల్పుటకు, ప్రతినిధుల బృందమును (PENAL OF CANDIDATES) ఎన్నుకొని వారిలో నుంచి, పంతుల లేక లాటరీ పీఠముమీద పంచాయితీలను, కమిటీలను యెన్నుకొనుట ఆచరణీయం గాదా అనే విషయమై ఆలోచించుచున్నారు. ఇలాంటి పరిస్థితులలో పాశ్చాత్యదేశాలలో అమలునందున్న ఏదో ఒకరకపు ప్రజాస్వామికమును అవలంబించ లేదని నిందించటం ధావ్యంగాదు. పతితప్రజలు ప్రజాస్వామిక విధానము నవలంబించరాదనిగాదు. ప్రజాస్వామిక విధానములో పాశ్చాత్యులవలె, ప్రవేశము లేదనే నెపంమీద, వారిని దాసత్వములో ముంచ రాదు. నీగ్రోలకు ప్రజాస్వామికములో తర్ఫీయితు యివ్వ నిరాకరించవలసిన అగత్యమేలేదే? ఒక్క ఇండియాలోతప్ప, మరేయితర బ్రిటిష్ వలస దేశాలలోను ఇంతవరకు ప్రజాస్వామికమును సామ్రాజ్యవాదులు వరిచేశపెట్టనైనాలేదు. పైపెచ్చు శిధిలమైపోవుచున్న ముఠా పెద్దల పెత్తనము విధానమును. అంటే పురాణ వంశతంత్ర విధానమును. వలస దేశాలలో గవర్నర్లు నిర్మాణించుచున్నారు! వలస దేశాలలో ప్రజాస్వామికమును ప్రవేశపెట్టి పతితప్రజల నభివృద్ధిపరచే విషయంలో ఫ్రెంచివారు గూడ సరిగా పనిచేయనేలేదనాలి. తమకు అనుకూలంగావుండు కొద్ది దేశాలకు మినహాయించితే, మొత్తంగా పతితవర్గాలలో ప్రజాస్వామికమును ప్రవేశపెట్టలేదనే అనాలి.

ఈవిధంగా తమ చేతులక్రింద నలిపివేస్తూ, నవయుగ గమనంతో పతితప్రజలకు సంబంధం లేకుండా చేస్తూన్న యీ పెత్తందారులే, తమ చర్యలను విస్మరించి, పతితప్రజలను ప్రజాస్వామిక విధానము కలవాటుపడని మొరటుజాతి అని చిత్రించటం ఉచితమ్యంగాదు. అవకాశంవుంటే, తెల్లదొరలను మించిన ప్రజాస్వామిక జీవనమునే పతితప్రజలు అవలంబించగలరు.

మనవి

కాగితము వగయిరాలకున్నూ కొన్ని వస్తువులకున్నూ ధరలు విపరీతముగ పెరిగిపోవుటచే మా గ్రంథములకున్నూ కొన్ని మందులకున్నూ 1—8—44 తేది నుండియు ధరలను తప్పక అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.

ఇట్లు,
డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి. (M.S.M.Ry.)

మెషినరీ

మాకంపెనీలో వర్లమిషనర్లుకు కావలసిన అన్నివిధములయిన్ని హార్డు సామానులు, బెల్టులు, వాటరు పంపులు, పయిపులు, పయిపు పిటింగు సామానులు, క్రొత్తవి, పాతవి, సరసమయిన ధరలకు విక్రయించబడును. కెకండుహ్యాండు ఆయిల్ యింజనులు కూడా సప్లయి చేయబడును.

యస్. వి. కృష్ణయ్య.
మిల్లుస్టోర్సు, హార్డువేరు మిషనరీ మర్చంటు.
ప్రిమియరు బ్యాంకు యెదుట - నెల్లూరు.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముల పెట్ రూ. 7—0—0.
ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.



డోంగ్రేగారి

బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.



నకలు మందులను
చూచి మోసపోకుడు ★

అనే కాంగ్లాయుర్వేద డాక్టరు లాహోరిలో
దించిన డా॥ పెండలు నారసింహారావు
చర్మరంజన్ (రిజిష్టర్డు)
సమస్త చర్మవ్యాధులకు ఉపయోగించును.


యోగరత్నాకరము

ప్రథమ ద్వితీయ సంపుటములు 13-0-0
(ఖర్చులు ప్రత్యేకము)
అడ్రసు :
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం
దండువారివీధి. : : నెల్లూరు.

నవయౌవనము

ధాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసిని యుక్తమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును రతిక్రీడయందు సాటిలేని ఆనంద మిచ్చును. డప్పి రూ. 1-8-0
మదనమంజరిఫార్మసీ. [illegible], మదరాసు
నెల్లూరు: ఆర్యా ఫార్మసీ, ట్రంకురోడ్డు.

నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన యం. కె. కోరాగారి
దంతములు కట్టు ఆసుపత్రి.



కృత్రిమదంతములు ఒక్కొక్కటిగాగాని, పూర్తిసెట్టుగాగాని కట్టబడును.
పండ్లు కట్టడమేగాదు, దంత - చిగుళ్ళ చికిత్సగూడ చేయబడును. చెడినపండ్లు బాధలేకనే సునాయాసముగా తీసివేయబడును.
డా॥ యం. కె. కోరా, ట్రంకురోడ్డు, నెల్లూరు.



హరినాధబాబా అండ్ కో.,

ముంగమూరువారివీధి :: :: :: నెల్లూరు.

క్యానరిచ్చి అండ్ కంపెనీవారి హోసు పైపులు యితర రబ్బరు ప్రొడక్టులకు ఏజంట్లు.
★
కిర్లొస్కరు, పి. యస్. జి. పంపుల స్టాకిస్టులు.
చిన్న యింజన్లు, పంపింగు సెట్లులు, పైపులు, పైపు ఫిటింగు సామాన్లు, బెల్టులు, పైపులు. రెంచీలు, స్టవులు, గ్రామఫోనులు, కైపుమిషన్లు వగైరా రెడీ స్టాకునుండి సప్లయి చేయగలము.
★
మిల్లులు, మిల్లు సామానులు, బాయిలర్లు, వగైరా ఆర్డరు ప్రకారము సకాలములో సప్లయి చేయగలము.
★
మూడుగాలన్లు బక్కెట్ల కపిల విక్రయమునకు సిద్ధముగా యున్నవి.
★
మైసూరుకు కావలసిన సుత్తులు పారలు వగైరాలుకూడా అవకాశమునుబట్టి అమ్మబడును.

రాజాజీ సూచనల ప్రకారం

పాకీస్థాన్‌లో చేరదగిన జిల్లాలు.

పంజాబ్ రాష్ట్రం

జిల్లా		జనసంఖ్యలో వెయ్యి మందికి మహమ్మదీయులు
లాహోరు	....	599
సియాల్కోట్	....	621
గుజరన్‌వాలా	....	707
షైక్‌పూర్	....	848
గుజరాత్	....	637
షాపూర్	....	828
జీలం	....	890
రావల్పిండి	....	828
అట్టోక్	....	910
మియన్వాలీ	....	870
మాంట్‌గోమరీ	....	691
లయాల్పూర్	....	625
ఝూంగ్	....	831
ముజఫర్‌పూర్	....	865
డేరాఘజీఖాన్	....	881
బెలూచీ ట్రాన్స్ ఫ్రాంటీర్ ట్రాక్		999
ముల్తాన్	....	802

సింధు రాష్ట్రం

కరాచీ	....	713
హైదరాబాద్	....	695
నవాష	....	760
లార్కానా	....	883
సుక్కూర్	....	700
థార్‌పార్కర్	....	525
ఎగువ సింధు సరిహద్దు	....	899

బెలూచీ స్థానం

బ్రిటిష్ బెలూచిస్థాన్	....	870
బెలూచిస్థాన్ స్టేట్స్	....	975

సరిహద్దు రాష్ట్రం

హజారా	....	950
పెషావర్	....	922
కోహట్	....	924
బన్నూ	....	879
డేరా ఇస్మాయిల్‌ఖాన్	....	860

బెంగాలు రాష్ట్రం

నాదియా	....	619
ముర్షిదాబాదు	....	555
జెస్సూర్	....	620
రాజ్‌షాహి	....	757
రంగపూర్	....	710
బోగ్రా	....	835
పాబ్నా	....	780
మాల్దా	....	542
ఢక్కా	....	698
మైమన్‌సింగ్	....	768
ఫరీద్‌పూర్	....	651
బారిసాల్	....	724
టిప్పేరా	....	780
నొఖాలి	....	785
చిట్టగాంగ్	....	767

అస్సాం రాష్ట్రం

సిల్హెట్	....	592

పాకీస్థాన్‌లో చేరదగని జిల్లాలు.

పంజాబ్ రాష్ట్రం

		జనసంఖ్యలో వెయ్యి మందికి మహమ్మదీయులు
హిస్సార్	....	278
రోహతక్	....	171
గుర్‌గావ్	....	321
కర్నాల్	....	305
అంబాలా	....	308
సిమ్లా	....	158
కాంగ్రా	....	50
హోషియార్‌పూర్	....	328
జలంధర్	....	448
లూధియానా	....	351
ఫెరోజ్‌పూర్	....	448
అమృతసర్	....	469

బెంగాల్ రాష్ట్రం

బర్ద్వాన్	....	189
బీర్‌భూమి	....	256
బంకూరా	....	47
మిడ్నపూర్	....	75
హూగ్లీ	....	170
హౌరా	....	211
హౌరపట్నం	....	213
24 పరగణాలు	....	346
ఢాకా	....	413
కలకత్తా	....	250
కలకత్తా పల్లెలు	....	190
ఖుల్నా	....	493
జల్‌పాయిగురి	....	230
డార్జిలింగు	....	25

విద్యార్థి కాంగ్రెస్

బెజవాడలో 6 తేదీ జరుగవలసిన కృష్ణాజిల్లా విద్యార్థి, యువజన కాంగ్రెస్‌వర్కర్ల సమావేశాన్ని జిల్లా కలెక్టరు నిషేధించారు.

• • •

గాంధీజీవద్దకు వెళ్లిన ఆంధ్రయువకాంగ్రెస్ రాయబారవర్గంలోని సభ్యులు శ్రీ మైనేని రామకోటయ్య, రామకుమారవర్మగార్లు కృష్ణాజిల్లాలో చినముత్తేవి పెదముత్తేవి మున్నగు పది గ్రామాలలో పర్యటనచేసి, రు 500/-నిధిని వసూలుచేశారు.

• • •

రాయబారవర్గంలోని మరొక సభ్యులు శ్రీ వి. యల్. సుందరరావు మద్రాసు, నెల్లూరు పట్టణాలలో విద్యార్థి సభలలో రాయబార విశేషాలుతెల్పి, దగ్గుపాడు, ఇరువులపాడు, మాల్గూరు, రావూరుమున్నగు గ్రామాలలో, యువకాంగ్రెసు వర్కర్లతో, రాయబార విశేషాలగురించి సంభాషించారు.

• • •

నందిగామ తాలూకా యువ కాంగ్రెసువర్కర్లు 30 తేదీన గరికపాటి కృష్ణమూర్తిగారి అధ్యక్షతన సమావేశమై సాతులూరు రాఘవయ్యగారిని తాలూకా కన్వీనర్‌గా ఎన్నుకొన్నారు; గాంధీజీ, రాజాజీ సూచనల బలపర్చి, గాంధీజీ నాయకత్వంలో విశ్వాసం ప్రకటించారు. • • •

అన్నామలై యూనివర్శిటీ విద్యార్థి గుంటూరు జిల్లా మొవ్వ వాస్తవ్యులు శ్రీ కొరిటాల ప్రకాశరావుగారిపై ఇంటర్న్‌మెంటు ఉత్తరువు దిక్కరించారనే నేరం మోపబడింది. కేసు 10 వ తేదీ వాయిదా.

• • •

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసు ప్రతినిధుల సమావేశం గుంటూరులోగాక, తెనాలిలో, రేపు (12 తేది) జరుగును.

• • •

ఈ సమావేశంతోపాటే, తాలూకా యువకాంగ్రెస్ కన్వీనర్లు, వర్కర్ల సమావేశంగూడ తెనాలిలోనే జరుగును.

ఎల్లప్పుడు సాకమ్మాస్ కాఫీ వాడుడు

Agents: NARASIMHAM & Co., Trunk Road, NELLORE.

జమీన్ రైతు చందా:

సంవత్సరానికి	5—0—0
అర్ధ సంవత్సరానికి	2—12—0
విడి ప్రతి	0—1—6

రాజమండ్రి జయా టాకీస్‌లో

ఈ నెలలో విడుదల.

★

ఆచార్య ఆత్రే ప్రొడక్షన్సువారి

★ దిల్ కీ బాత్ ★

వనమాల, దుర్గాఖోటే, ఈశ్వరలాల్, దీక్షిత్.

★

కడుపుబ్బ నవ్వించు హాస్యరసచిత్రం

●

మిగతచోట్ల విడుదల నిరీక్షించుడు.

For Andhra & Ceded:

FAMOUS FILMS CIRCUIT,

NELLORE.

మీ ఆరోగ్యానికి గ్యారంటీ : ★

శక్తిమయి

(డాక్టరు పరీక్షకాగినది)

బలము, ఆరోగ్యము, ఉష్ణరక్తము, తేజస్సు, నిత్యయౌవనము, ఆనందము ప్రసాదించే శక్తిప్రదాయిని శక్తిమయి (లేహ్యం) 20 రోజుల టిన్ను 3 రూపాయలు మాత్రమే.

సూరజ్ ఫార్మసీ,

వాషర్‌మెన్‌పేట : : మద్రాసు.

నెల్లూరు, కృష్ణ, గుంటూరు, గోదావరి, వైజాగ్ జిల్లాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :—

కావలి బ్రదర్స్,

గూడూరు (నెల్లూరుజిల్లా)

ఈశ్వర్సు

రత్నపురుష లేహ్యం

బలము, యౌవనముకు

(అన్నిషాపులలోను)

గ్రాంఫోను రికార్డులకు ప్రాతినిధ్యం.

శ్రీ

దివాకర స్టోర్సు

ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

ఇండియన్ బెల్డోనా

(రిజిష్టర్డు)

ఇండియన్ బెల్డోనా హిందూదేశపు శాస్త్రీయముగా మూలికలచే చేయబడిన అద్భుత గుణముగల పరాపు.

ఉపయోగములు.

కీళ్ళనొప్పులు, వరిబిజము, బెణుకులు, అంటువాతములు, రాచపుండ్లు, అర్ధకత్ర, పరిశె గడ్డలు మొదలగు అన్నిరకముల గడ్డలు, కొరుకు, మేహవ్రణములు, గవద బిళ్ళలు, పలురకముల దెబ్బలు, గండమాల, కర్బాణి, ఏనుగుకాలు, కాళ్ళువాపు, బెణుకులు, శరీరము నందేభాగమునకైన వాపు, రక్తము, గడ్డ కట్టుట, కుక్క, ఎలుక, మొదలగు జంతువులకాట్లకు, ఇనుము, గాజువాట్లచే కలిగిన గాయములకు ఉపయోగించును. వారువిధము మందులోపుండును. మూలికా ప్రయోగముచే తయారుచేయబడిన లోహ, పాషాణ, భస్మ సిందూరములు మా వద్ద దొరకును. మా క్యాటలాగు చూడుడు.

సిద్ధా ఫార్మసీ - తెనాలి.

★ కృష్ణా అండ్ కో ★

బుక్ సెల్లర్సు etc., ట్రంకురోడ్డు, (పార్కు-ప్రక్కన) నెల్లూరు.

మావద్ద, కాలేజీ, హైస్కూలు, మిడిల్‌స్కూలు అన్నిబోర్డుస్కూళ్ల టెక్స్టు పుస్తకాలు. నోటు పుస్తకాలు. స్టేషనరీ సామానులు. రోజు అవసరాలు అన్నిరకాలుగూడ చౌక ధరకు దొరకును.

—: నిరాశ జెందకుడు :—

★

ఏలాటి దురభ్యాసములచేనయినా, వీర్యపటుత్వం పూర్తిగ గోల్పోయినవారికి, కల్పతరువు.

వెంటనే తెలిసికొనుడు.

డా. టి. రామచంద్రరావు.

మిరియాలపాలెం, ఒంగోలు.

నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

వి. ఆర్. కాలేజీ

కాలేజీ కమిటీ ఎన్నికల హడావిడి జోరుగా సాగుతున్నది. నా మిడతంబొట్లు జోశ్యం ప్రకారం 8 గురు అభ్యర్థులలో మ్యాడుగా 4 గురు గెలుస్తారు. ఇద్దరు తప్పక ఓడిపోతారు. ఆ యిద్దరు ఎవరంటారా? 14 తేదీ తర్వాత అడిగండి మీనం, మేషం లెక్కించి చెపుతాను.

తర్వాత రాజా నామినేషన్ 4 గురు, కో ఆప్షన్ 5 గురు జరగాలె. ఇవన్నీ చక్కగా జరుపమని మా కోర్కె.

శ్లో॥ న మొగమాటం, న పక్షపాతం
దక్షత్వవ్యక్తే, శ్నియామకంచేత
శచేవ కమిటీ, కాలేజి సంస్థా
కళోజ్వలం, న్యాయేన మార్గ॥

అవీ–ఇవీ

వేణుగోపాలస్వామి దేవాలయం తాలూకా యు 7.07 ట్లు భూములున్నా యింట్ల నివేశం క్రింద ఒకే లాటుగా రు 82000 అక్షరాలా తొంభయి రెండువేల కు కొండపూడి మనుమడున్నా, ఆ తరువాత అల్లుడున్నా, అయిన బెజవాడ రామచంద్రారెడ్డిగారి కుమారుడు పేరిట కొన్నారు. తోలోపల యేదెటుంది లాభాలున్నవట. మొత్తానికి దేముడదృష్టవంతుడే. కొన్నవారు ఒక సంవత్సరం తంటాలు పడాలె. ఈ భూములకు మొదట్లోఉన్న శేషగిరిరావు భూమి కొనాలె. (ఆభూమి ఎంతవరకైనా పెట్టికొని తీరాలె) ప్లాటుచేసి అమ్మేటప్పటికి ఏ రెండేళ్లో పడుతుంది. ఈ లోపల ఖర్చులు, వడ్డీ వగయిరాలు. అంతా ఆయిన తర్వాత ఆనాటికి కాలం ఎట్లావుంటుందో? కావున యీనాటికి దేముడే అదృష్టవంతుడు.

• • •

నెల్లూరులో యిండ్లకొరకు గల స్థితి మహాఘోరంగావుంది: మూడు పెన్షన్ లెక్కల తీసుకుంటే 25 వేలనుండి 55 వేలకు పెరిగింది బర్మా జనాభా. వ్యాధులదూపేట, వ్యాజ్యాల రూపేట, బర్మాజేరే వ్యక్తుల నివాసాలు అనంతం. పైపెచ్చు ఫస్టుగ్రేడ్ కాలేజీకూడా అయినది. ఈదినం ఇంటర్ విద్యార్థులు 708 మంది, బి. ఏ. విద్యార్థులు 80 మందివున్నారు. వీరందరికి రూములుకావాలె. వచ్చేసంవత్సరంనుండి మరివిద్యార్థుల సంఖ్య పెరిగిపోతుంది. ఇక్కడ తాడు గలవి కట్టిన యిండ్లులేవు. కావున ధనం చేతులో వున్నవారు స్థలాలు తీసి ముందు విద్యార్థులకు రూములు నిర్మించండి. మీధనానికి మంచి వడ్డీ గిడుతుంది.

అట్లా కట్టాలంటే కాలేజీకి దగ్గరగా కస్తూరీదేవి విద్యాలయ కమిటీ వగయిరాల దాదాపు 1200 అంకణాల స్థలం 22 ప్లాట్లు ఈనెల 20 తేదీనాడు యీలం ద్వారా విక్రయించబోతున్నారు. ధనాఢ్యులు త్వరపడండి.

• • •

ఆగష్టు 8 తేదిన నెల్లూరులో హర్తాళ్ జరిగింది. కాంగ్రెసుకు వ్యతిరేకులుకున్న ఒక్కరు పైడా సుబ్బరామయ్య కొట్టుగూడమూశారు. కాని మూయమని చెప్పిన వాళ్ళెవరూలేరు.

• • •

కట్టెల బొగ్గులకరవు ఏమీలేదు. వర్షాకాలం వస్తున్నది. కలెక్టరుగారు శ్రద్ధపుచ్చుకోకపోతే ధరవంటి సల్లులు మాదిరిగా మాడిపోతుంది సార్.

హోటలువాళ్ల స్థితి మెరుగ్గావుంది. వాళ్లను సైలమునుంచి తెప్పుకోవచ్చునన్నారు. ఏ హోటల్లో జూచినా ఇన్నరు 20, 30 బండ్ల కట్టె స్టాకు పేర్పడ్డది. వర్తక మాత్రంబాధపడుతున్నది.

• • •

బ్రహ్మశ్రీ శ్రీరాములశెట్టిగారు 6 తేది స్వర్గస్థులైరని తెలుపుటకు విచారిస్తున్నాము.

అనాదిగా గౌరవ మర్యాదలుగల్గు కుటుంబం, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో సౌఖ్యం బద్ధులున్న కుటుంబాలు.

వర్తక యిచ్చిన దానయ్యకోగూడా శ్రీరాములశెట్టిగారికి 8 గురు పుత్రులున్నారు. వారి కుటుంబానికి మా సానుభూతి.

• • •

పాటూరు సుబ్బరామయ్యగారికి 'పి' స్థానయిచ్చారు.

• • •

అల్లూరు కేసు:—హైకోర్టు అప్పీలులో శిక్షయ తగ్గించారు. బహుశా ఫెడరల్ కోర్టువరకుపోవచ్చును.

• • •

దొంగ దొంగతనాలు పెరిగిపోతున్నవి. 8 తేది ఉత్తర బస్ స్టాండువద్ద పొటలుకు బస్‌లోజిగిన ఒకవ్యక్తి జాలాకు రు 104 లు పర్సు పోయింది.

8 తేది రాత్రి వినాయక హాల్లో బంగులూరు ఒక వ్యక్తి జాలాకు సుమారు రు 450 లు తస్కరిని నారు. అక్కడున్న పోలీసువారికద్దు అలక్షిస్తాగా చెప్పుతున్నారు.

• • •

యాజనిక్కి పంచాయతి ప్రెసిడెంటు శ్రీ... యిద్దరి పూడిదీని వేరాట. పనిజేస్తేగదా.

• • •

గూడూరుబోర్డు 4 గురు సభ్యుల మాత్రముండి కోరంలేకుండా యీరున్నారు. బోర్డు సూపర్సీడ్ చేయుగానికిబడులు రాజీనామాయిచ్చిన 8 స్థానాలకు మెలెక్షన్ జరపమున్నారట. ఆసక్యమని ఆయన ప్రభుత్వం ఆలోచించదు కాబోలు?

కావలి దొంగతనం.

6 రాత్రి పోస్టల్ ఉద్యోగియింట్లో రు. 700 దోచి, 7 తేది సయ్యద్ బాలింపద్ద చోరీసొత్తులు పట్టుబడ్డవి. 4 మాసాలు కఠినశిక్ష విధించారు. ఈ సందర్భంలో పలాకీగా పనిజేసినసర్కిల్ రంగనాయకులనాయుడు, సబ్‌యిన్స్పెక్టరు అబ్దుల్ వాహదుగార్లు అభినందనీయులు.

— డా॥ సుబ్బరామయ్య.

యుద్ధపురాణం

జపానురంగం

జపానుసేనలు బర్మారంగంలో పూర్తిగా ఓడిపోతున్నవి. మిట్కీనా స్టిల్‌వెల్ సేనలకులొంగినది. ఈ నగరం పతనమవడంతోనే వరావలినది ప్రయాణంకూడా మిత్రసేనలకు సుగమంగా ఏర్పడి భూమార్గంలోనే రంగూనును సాధించడానికి వీలు ఉండదని స్టిల్‌వెల్ సేనాని అంటున్నారు. మిట్కీనాకు ఆగ్నేయంగా 50 మైళ్ళ దూరంలోను, బర్మారోడ్డుకు 20 మైళ్ళు పశ్చిమంగావున్న టింగ్‌టింగ్ పతనమవడంవల్ల బర్మారోడ్డు లెడోరోడ్లకు రక్షణ ఏర్పడుతున్నది. చిందుయానది ప్రవాహ తగిన వరదలను అందజేయడానికి పూర్తిఅవకాశం ఏర్పడుతున్నది. ఇండియాలోనుంచి బర్మా హద్దునుదాటి కాలా లోయలోని టాము అనేగ్రామాన్ని పట్టుకొని యింకా మిత్రులు ముందుకు సాగిపోతున్నారు. దక్షిణ చైనాలో కాంటన్-హాంకో రైలుమార్గంపై ముఖ్య రైలుకేంద్రమున్నూ ప్రముఖ పట్టణమున్నూ అయిన హేంగ్యాంగ్‌ను జపానువారు పట్టుకొన్నట్లు తెలుస్తున్నారు. పసిఫిక్ రంగంలో నావికాయుద్ధాలలో జపానుకు పరాజయం సిద్ధంగావుంది. పోయిన వారపు వార్తలప్రకారం దావినర్స్‌హిల్సుదగ్గర అమెరికను నావలు కేంద్రీకరణం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ దావినర్స్‌హిల్సు టోక్యోకు 550 మైళ్ల దక్షిణంగా ఉన్నవి. ఇవికూడా మైనట్లయితే జపాను గర్భకుహరిది అపాయం ఏర్పడుతుంది. యుద్ధం ఇక జపాను దగ్గర సముద్రంలోనే జరుగుతుందన్నమాట.

రెండో రంగం

రెండో యుద్ధరంగం విజయవంతంగా సాగిపోతున్నది. సెంట్‌లోకు పశ్చిమంగా ఉండిన జర్మను సేనల ఛేదించి మిత్రసేనలు సముద్రమార్గంగా తిరిగి అప్రాంచెస్‌గురించి బ్రిటనీ రాష్ట్రంలోనికి పురోగమించాయి. బ్రెస్టు ద్వీపకల్పం వేరు చేయబడ్డది. అమెరికన్‌సేనలు ప్యారిస్ నగరానికి 80 మైళ్ల దూరంలో ఉన్నవి. తెక్కలదాటుటారా నుంచి తప్పించడానికి 17వేల ప్రేంచి విప్లవకులందును నుంచి వేరు ప్రదేశాలకిపంపారు. ఇటలీలో ఫ్లారెన్సు నగరం మనవారి శక్తిస్పిరావడంకు దొంగుడున్నది. యుగోస్లావ్ సేనలు గ్రీసుదేశంలోనికి ప్రవేశిస్తున్నవి.

రష్యా యుద్ధం

రష్యాసేనలు తూర్పు ప్రష్యాలోనికి, అంటే జర్మను రాజ్యంలోనికి వచ్చిన వన్నమాట. తూర్పురంగంలో త్వరితగమనంతో రష్యన్లు లోనికి వస్తున్నారు. కోవ్నోను పట్టుకొని రష్యన్లు బాల్టిక్ సముద్రతీరంలోని రీగ్యాలర్, రావిస్బర్గ్ రేవు పట్టణాలపైకి ఎత్తిపోతున్నారు. పోలాండు ప్రధాననగరం వార్సా పతనం సిద్ధమౌతూన్నది. నగరంలోనే స్వతంత్ర సేనలు కొంతభాగం ఆక్రమించుకొన్నవి. రష్యన్లు ఈనగరానికి పైగా ప్రదేశాలను ఆక్రమించుకొని అన్నిపైపులనుండి దీన్ని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. (వి. యన్. వి.)

శ్రీకస్తూరీదేవి గరల్సుహైస్కూలు

హాస్టలు ప్రారంభం

శ్రీ కస్తూరీదేవి గరల్సు హైస్కూలు (నెల్లూరు) నందు హాస్టలు ప్రారంభించినారు. హాస్టలులో చేరదలచు విద్యార్థినులందరు చేరవచ్చును. హాస్టలు సౌకర్యములకొరకు ఇంతవరకు ఈ విద్యాలయమునందు చేరని విద్యార్థినులుకూడ ఇప్పుడు చేరవచ్చును. హాస్టలు రూల్సు, వద్దతులనుగూర్చి వివరములు తెలుసుకొనగోరువారు సమిటీవారికి వ్రాసిగాని, మా యింటికి స్వయముగావచ్చి విచారించిగాని తెలుసుకొనవచ్చును.

నెల్లూరు డి॥ము॥ కోర్టులో

I. A. No. 90/44
O.S. No. 576/43

వాదులు, (పిటీషనర్లు) కొనిసెట్టి బాలసుబ్రహ్మణ్యం వగైరాలు,

Vs

ప్రతివాదులు (రెస్పాండెంట్లు) శింగంశెట్టి వెంకటేశ్వర్లు వగైరాలు.

1 వ రెస్పాండెంటు - శింగంశెట్టి వెంకటేశ్వర్లుగారికి.

యీ నెంబరున వారి మీ వస్తువులమీద వేయబడిన దావాలో దావా తిరిగి ఫైలులోకి తెమ్మని కోరి పిటీషను పెట్టినందుకు నోటీసు కుగాను 318-8-1944 కి వాయిదా. మీరు సదరుదావాలో గాని, పిటీషనులోగాని, గం అజెపడింపు వాటు దాఖలా వగైరా 10 గం॥ కోర్టుకు హాజరై కోర్టువారితో మనవి చేసుకోవలయును. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

వి.వి. కృష్ణయ్య, వాది వకీలు.

నాణ్యమునకు — — —
— నవ నాగరకతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్‌ప్లనేడ్ — బ్రాంచిల్లు
మదరాసు — నెల్లూరు

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది, అవ్యాధి బాధనుండి మిమ్మును విముక్తులచేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7-0-0

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

గోపాయి చిట్కా

ఒకటి మొండివ్యాధికి అయినానుసరే 3 రోజులు మొదలు 7-రోజులమందు చాలును. శెగ్గు పొప్పులు, కొలుకు, పవాయి పుండ్లుయోని పుట్ట, లింగపుట్ట, అంగిట్లోపుండ్లు, ముక్కు రెప్ప, పీల మత్తుపట్టు, గనోరియా సంబంధమైన కరుపునొప్పులు, మేహవ్రణములు బాధలకు చిన్నమయిన సాధనం.

1 డా. 8 పొట్లాలు, పోస్టుఖర్చులు వేరు.
సందల కేశవులు,
చిన్నబజారు, నెల్లూరు.

వచ్చుచున్నది.——

*

ఫేమస్ ఫిలిమ్సు (బొంబాయి)

వారి

ఫూల్

(The Flower)

*

వీనా, సితారా, పృధ్వీరాజ్, యాకూబ్,
మజహర్‌ఖాన్,
మ్యాజిక్, గులాంహైదర్.

★ *Sole Distributors for South* ★
FAMOUS FILMS CIRCUIT,
NELLORE.

Printed, Published, & Edited by V. Rama Naidu, Zamin Ryot Power Press, Dandigunta St, Nellore.

చిత్రజగత్

కృష్ణవేణి :-

ఫిలింకంపెనీ పేరేమిటో, ఫిలింపేరేమిటో తెలియదుగానీ శ్రీపాద విశ్వయ్య శాస్త్రిగారు రచించిన. పాటలలోని.

"భూపతిజంపితిగా మగడు భూరిభుజంగము
దేహజన్మే నే
పాపదతెంచితెంచి యుదయాత్ముని
పట్టుమునేరి వేశ్యనై
పాపముగట్టుకొంటి తన పట్టివిటుండని
కౌగిలించి సం
తానముజెంది అగ్నిబడి దగ్ధముగాకను
గొల్లదాననై
యూపనికొప్పుకొంటి నృపతీ వగపేటికి
పల్లటించినా"

అనే పద్యాన్ని అనుసరించినది కృష్ణ. 'శాస్త్రీవారిరచన ఇక ఫిలినవారి 'హవేలీ'లో యే విషయానికి లోటుంటుంది?

* * *

మాయాలోకం:—

సారథి బ్రహ్మసృష్టి 'మాయలోకం.' కథ కాంభోజరాజు చరిత్రను అనుసరించింది. నటీనట వర్గం, కన్నాంబ. సి. యస్. ఆర్. డాక్టర్ గోవిందరాజుల వెంకటసుబ్బారావు పంతులు మున్నగువారు. 6-4-లి న్యూటోన్‌లో ప్రారంభోత్సవం బ్రహ్మాండంగా జరిగిపోయింది. దిగ్విజయీభవ!

* * *

గృహలక్ష్మి

దర్శకుడు రెడ్డి, గిండి ప్రాంతారణ్య భూములలో 'అమృతహస్త' కృషి కాలోలు. మినుకు మినుకుమను ఆయాకాశిరణ ప్రసారము.

జననం :—సీతారామజననం మీర్జాపుర రాజప్రాసాదమున. ఎంత విశ్వామిత్రపాలనమున్నా, ఎంత నీవు బలరాముడవైనా, శూర్పణఖాది దుష్టరాక్షసగణ పరివృతమైనది ప్రదేశం, జాగ్రత నాయనా!

* * *

వైజయంతి :—

ఎన్ని అవాంతరాలు వచ్చినా దాటుకొని జగన్నాథులు "Darling" తో శీఘ్రముగా చిత్ర నిర్మాణరంగం పై అవతరించబోతారుట.

పాదుకలు:—

రాజరాజేశ్వరీ బృందమంతయూ బాదులతిరి ఏల బడియున్నది. మునిపత్నులెల్లరు వారద్వారా ఆశ్రమమున నృత్యగీతాదులతో రామప్రభునాహ్వానించి ఆహ్లాదపర్చారు. నాగభూషణంరు పత్నీవియోగమును విస్మరించి ముందుకువస్తున్నారు. అయితే సిద్ధహస్తులు రామనాథ్, శేఖర్ తీర్చిదిద్దగాల ప్రయాణసన్నాహానికి కొంత ఆలస్యంకావచ్చు.

* * *

త్యాగయ్యగారి

"నాగయ్యలో త్యాగబ్రహ్మ" అరియకుండి రామయ్యగారట.

దర్శకుడు తమకే, పాటకుడు అరవే.

* * *

వాహిని:—

వారేమంటున్నారు?

మధుర సంగీతపీయూషమును రామమతి తాగించునట. మర్యేమర్యే చింతకాయపచ్చడిని శివరావు నాలుకకు తాకించునట, నాగయ్య పాడునట. సముద్రాలు నాలుకమీద ఆడునట—

* * *

భీష్మ:—

చాలాభాగం పూర్తి కావచ్చింది.

సంసారం:—

నారద సంసారం సెన్సార్‌గూడా అయి ప్రయాణభేరి మ్రోగిస్తున్నది.

తాసిల్దార్:—

చకచకగా తయారవుతున్నాడు స్త్రీలతో

* * *

స్టుడియోల్లో!—

గతవారం వింతలు:-కొందరు తారలు పక్షీంద్రులను మార్చుకొనిరి (Exchange)

కొందరు ప్రొడ్యూసర్లు చేసిన కాల్‌షీట్లు క్యాన్సల్ చేసుకొనిరి.

ఒకతార పేపరువార్తలు తనకు ఆరోపించుకొని "ధిమికిట ధిం ధిమికిట"యని నృత్యమొనర్చెను.

20 th Century Fox ఫిలింవార్ల ఆఫీసు మౌంట్ రోడ్డులో కాలిపోయి ఫిలిం డబ్బాలు తగులబడ్డాయి.

వెల్లింగ్టన్‌వద్ద అమృతాంజనం డబ్బాలు ఎక్కువ ఖర్చవుతున్నవట.

—"టార్చి"

తెనాలి విద్యార్థి కాంగ్రెసు.

తెనాలి పట్టణ విద్యార్థి కాంగ్రెసు సభ్యులు యం. నారాయణరావు అధ్యక్షతన సమావేశమై, కె. యు. రావును కార్యదర్శిగను, యం. నారాయణరావును సహాయ కార్యదర్శిగను, కె. యు. ఆర్. చౌదరిని కోశాధికారిగను, మరి పదముగ్గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. బెల్లంకొత్తం కంట్రోలు రేటుకు, న్యాయ ష్టోర్సుద్వారా సప్లయిచేయించాలని కోరుచూ తీర్మానించారు.

కమేండిరింగు అధికారుల ధూం ధాములు.

అధికాహారోత్పత్తి పొగించవలెనని ఒకవంక రైతులను కోరుతున్న ప్రభుత్వమే, గ్రెయిన్‌పర్చేజింగు ఆఫీసరుల ద్వారా, రైతులను నానాయాతనల పాల్జేస్తూ, రైతుల నిరుత్సాహపరుస్తున్న నిదర్శనాలు నానాటికీ యెక్కువే అవుతున్నాయి. ఈ విధానం అధికాహారోత్పత్తికే గాక, అసలు ఆహారపదార్థాల ఉత్పత్తికే భంగకరం. నిరుత్సాహులయిన రైతులను, గ్రెయిన్‌పర్చేజింగ్ ఆఫీసరుల బాంధూముల నుంచి రక్షించిన నాడే ఆహారసమస్య పరిష్కారం, జయప్రదంగాగల దని మరొకసారి హెచ్చరించ వలసివస్తున్నది. ఉదాహరణకు తెనాలి తాలూకా యామని గ్రామం చూడండి. ఆ గ్రామం జనసంఖ్య 6400, వీరుగాక, చుట్టుపట్ల గ్రామాలలోని వ్యవసాయకూలీలు మున్నగువారు మరొక వెయ్యిమంది ఆ గ్రామం పంటమీదనే ఆధారపడివుంటారు.

గ్రామాధికారులు, తయారుచేసిన లెక్కల ప్రకారమే ఆ గ్రామంలో నిల్వవున్న ధాన్యం 8 వేల బస్తాలు పిండివరికిగాని, అంటే మరో ఆరుమాసాలకుగాని కొత్త ధాన్యం యిండ్లకురాదు. అంటే యీ నిల్వధాన్యంతోనే, మరో ఆరుమాసాలు గడవాలి గ్రామమంతటికీ. నేరు ప్రభుత్వాధికారులు కుటుంబ ఖర్చుల క్రిందపడయుతున్న ధాన్యం లెక్క ప్రకారంచూచినా, 6400 జనాభాకు, నిల్వవుండే 8 వేల బస్తాల ధాన్యమే చాలదు అని స్పష్టమౌతుంది.

కాని పల్లెటూళ్లంటే లక్ష్యంలేదని గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్లు తమచర్యల ద్వారా నిరూపించుకున్నారు. గ్రామావసరాలకే అక్కర యున్నట్లు నిల్వ ధాన్యం సరిపోయేట్లుంటే, అందులో 5000 బస్తాల ధాన్యాన్ని రిక్విజిషన్‌చేశారు. 3 వేల బస్తాలతో, 6400 జనం, ఆరుమాసాలపాటు బ్రతకాలన్నమాట!

"పల్లెటూళ్లేమైతే మాకేం" అని ఈ చర్య ద్వారా ప్రకటించుకున్నారు.

ఆ రిక్విజిషన్‌చేసిన ధాన్యమైనా, 24 మైళ్ల దూరంలోవున్న దుగ్గిరాల ఫ్యాక్టరీలకుగాని, 8 మైళ్ల దూరంలోవున్న తెనాలి మిల్లులకుగాని గాక, 20 మైళ్లదూరంలోవున్న గుంటూరు మిల్లులకు తోలాలని హుకుంజారీచేశారు. ఇది నాట్లకాలం, రైతులకు రాత్రింబవళ్లు తీరుబడిలేని వ్యవసాయ తరుణం. ఈ సమయంలో బస్తాకు 10 అణాలు యిస్తామన్నా 20 మైళ్ల దూరంలోవున్న గుంటూరుకు బండ్లు కట్టే మనిషే కనిపించడు!

వీటిని గమనించకపోవటముగాక్కు రైతులను వేధించుటకే యను కఠినపరంపారవలసివుంది. అదీ గాక, మార్కెటింగ్ ఫెడరేషన్‌ద్వారా బియ్యం సప్లయిచేయుటకు, కాంట్రాక్టు యివ్వబడిన ధాన్యాన్ని గూడ, యామనిలో బలవంతంగా రిక్విజిషన్ చేయటం, దానిద్వారా, గ్రుడ్డిలో మెల్లవలె కాస్తయినా రైతులు లాభం పొందుటకుగల అవకాశాన్ని త్రుంచివేయుట, రైతులపై పగసాధించుటకే అనవలసియుంది. యడ్లపల్లి, కొల్లూరు మొదలగు గ్రామాలలో రైతుల వడ్లకొట్లనే పగలగొట్టి, రిక్విజిషన్‌చేశారు.

ఇలాంటి వైపరీత్య విధానంవల్ల రైతులలో అసంతృప్తి చెలరేగి, అనర్థాంకురారితీయదా? రిక్విజిషన్ వల్ల రైతుల కష్టనష్టాల గురించి, రైతునాయకులు శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు స్వయంగా గుంటూరుజిల్లా కలెక్టరుకు తెలియజేశారు. రిక్విజిషన్‌చేయుటయే గాక, ధాన్యం ధర బస్తా 1కి 1 రూ. చొప్పున నిర్ణయించారట గూడ.

కలెక్టరుగారు విషయం గ్రహించి, ధాన్యం మిల్లులకు తోలుటకయ్యే ఖర్చులు, బండ్లవాడుగల క్రింద బస్తా 1కి 0-4-0 యిప్పించే విషయమై రివిన్యూ బోర్డు అంగీకారముకై వ్రాస్తున్నానని, మార్కెటింగ్ ఫెడరేషన్‌ద్వారా బియ్యం యిచ్చేట్లయితే, బియ్యమే తీసుకోబడునని, లోకల్ నిల్వలోని లోపాలు పర్చేజింగు ఆఫీసర్లు సర్దుబాటు చేస్తారనిచెప్పిరి.

— ఒ. వి.

తెలుగు చిత్రకళా ప్రపంచంలో
విజయదుందుభిని మ్రోగించనున్న

సారథివారి

మహోజ్వల తెలుగు చిత్రము

మాయలోకం

: తారా సందోహం :

శ్రీమతి పి. కన్నాంబ	సి. యస్. ఆర్. ఆంజనేయులు
,, శాంతకుమారి	డాక్టర్ జి. వి. సుబ్బారావు
,, కమలాకోట్నీస్	బెజవాడ రాజరత్నం

మొదలగువారు

ఇప్పుడు న్యూటోన్ స్టూడియోలో
తయారవుతూంది

: చిత్రనిర్మాత, దర్శకుడు :

గూడవల్లి రామబ్రహ్మం

For Particulars:

THE SARATHI FILMS LTD.,

6, Poes Road, Teynampet, MADRAS.

Printer, Publisher, & Editor; N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St., Nellore(S.I.)